తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్


గురువారం
7 మే 2025

పేజీలు : 08





Follow :

- భారత రాజ్యాంగం ఆవశ్యకతపై వర్క్ షాప్ నిర్వహణ
- రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో లేనందువలనే కుల మత విద్వేషాలు
- ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడం లేదు
- ఆవేదన వ్యక్త పరిచిన కవులు,కళాకారులు
- రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్నకు వక్తల అభినందనలు

# రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు

**కూకట్ పల్లి, మే 07(జనంసాక్షి) :**
తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జిల్లాల కవులు, కళాకారులు, రచయితలు, పాత్రికేయులు, పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ, డాక్టర్ బిఅర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు,జరిగితే, సమానత్వం ,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, వి సి కె రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్, ఉమా మహేష్, తెలంగాణ శ్యాం, జర్నలిస్ట్ సుగ్రీవుడు, చిరుమర్తి రాజు, బైరాగి మోహన్ రాచకొండ రమేష్, విశ్వనాధుల పుష్పగిరి, మల్లేష్,అంజి బాబు, జర్నలిస్ట్ భాస్కర్, జర్నలిస్ట్ సాయి, యాసాల బాలరాజ్ సాయిరాజ్, ప్రసన్న అక్క,అరుణ బంగారు, అనురాధ గౌడ్, పద్మజ రెడ్డి, అరుణ ఉపద్రాష్ట, కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు రాజ్యాంగంపై రాజ్యాంగ విలువలపై పాడిన పాటలు సభికులను ఆలోచింపజేశాయి.







## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ కె.శివాసేనారెడ్డి


లోపలి పేజీలో




## పెద ప్రజల గుండెల్లో చందు మాహరాజ్ చిరస్మరణీయులు

వివిధ పార్టీల నాయకులు, తనయుడు నరేష్ మహారాజ్.


లోపలి పేజీలో


## పరేషన్ సింధూర్ భారతీయ యుద్ధ చరిత్రలో ఓ సుస్థిర అధ్యాయం : అరికెపూడి

### మాజీ మంత్రి చందుమహారాజ్

# ఆశయ సాధనకు కలిసి కట్టుగా కృషి చేద్దాం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు**

**తాండూరు మే 7 (జనంసాక్షి) :**
మాజీ మంత్రి చందుమహా రాజ్ ఆశయ సాధనకు కలిసి కట్టుగా కృషి చేద్దామని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు పేర్కొన్నా రు. బుధవారం స్వర్గీయ మాజీ మంత్రి యం చంద్రశేఖర్ (చందు మహారాజ్) వర్దంతి సందర్భంగా పట్టణంలో ని విలియమూన్ చౌరస్తాలోని ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘన నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు మాట్లాడుతూ నిరుపేద ప్రజల గుండెల్లో చందు మహారాజ్ చిరస్మరణీయులని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించి మహోన్నత వ్యక్తి చందు మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,శ్రీనివాస్ చారి,మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.






లోపలి పేజీలో


## పలు ప్రాంతాల్లో మార్క్ డ్రిల్

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం : మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ మే 7 (జనంసాక్షి):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండి అఫ్జల్ రూ,60 వేలు, బీరయ్య రూ,52 వేలు అఖిల రూ,32 వేలు ,వర్ష రూ,60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఎండి రఫీక్, పోలేపాక అంజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , తావిడబోయిన గిరిబాబు, తుమ్మల దేవి రెడ్డి, పాసలలుకాస్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, జావిద్, సాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా కేశవరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి
- మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రెష్ యాదవ్
- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**శామీర్‌పేట (జనంసాక్షి):** స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం కేశవరంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం కేశవరం గ్రామంలో గుట్టపై వెలిసిన స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కల్యాణోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, గోనె హనుమంత రెడ్డి, జామ రవి, నాగరాజు, రవీందర్ రెడ్డి,బాల కృష్ణ,పలువురు దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**నాగారం, మే 07(జనంసాక్షి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను బుధవారం నాగారం శివశక్తి నగర్‌లోని శ్రీశ్రీశ్రీ పెరుమల్ల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో కన్నుల పండువగా నిర్వహించారు. నాగారం ఆర్యవైశ్య అన్న దాన బృందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం ఆర్యవైశ్య అన్నదాన బృందం నిర్వాహకులు గుండా వెంకటేశ్వర్లు గుప్తా, లింగ నాగేందర్ గుప్తా, లింగ అమరేందర్ గుప్తా, పోలవరపు శ్రీనివాస్ గుప్తా, ఉప్పల ప్రసన్నకుమార్ గుప్తా, రాయల శ్రవణ్ గుప్తా, సరపు శ్రీనివాస్ గుప్తా, గట్టు సత్యనారాయణ గుప్తా, బెజగం నవీన్ గుప్తా, నాగారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శివశంకర్ గుప్తా, కీసర ఐవిఎఫ్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రమేష్ గుప్తా, బెలిదే రాజు గుప్తా నీతి సంతోష్ గుప్తా, పాత వెంకటేశం గుప్తా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెజగం శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగాన్ని ఆవిష్కరించారు.



# కుకింగ్ పోటీలో విజేతగా రీజెన్సీ కళాశాల

**హైదరాబాద్, మే 7 (జనంసాక్షి):** యువ చెఫ్స్‌లో ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ (టీసీఏ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీసీఏ క్యులినరీ లీగ్ 2.0 పోటీలో రీజెన్సీ కళాశాల విజేతగా నిలిచింది. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో ఐదు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. అవి.. వరంగల్ గ్లోబల్ కళాశాలలో మిల్లెట్ మానియా, నిజామాబాద్ ఇన్ఫినిటీ కళాశాలలో తెలంగాణ ఫుడ్ చాలెంజ్, కరీంనగర్ కిమ్స్ కళాశాలలో బిర్యానీ వెర్సస్ పులావ్, హైదరాబాద్ ఐఐహెచ్ఎంసీఏలో ది ఆర్ట్ ఆఫ్ ప్లేట్, హైదరాబాద్ రీజెన్సీ కళాశాలలో నియో తెలంగాణ నిర్వహించారు. ప్రతి విభాగంలో ఉత్తమంగా నిలిచిన రెండు బృందాలు గ్రాండ్ ఫినాలేకి అర్హత సాధించాయి. ఈ ఫినాలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ (ఐహెచ్ఎం-హైదరాబాద్) వేదికగా జరిగింది. ఇది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థ. ఈ పోటీ ద్వారా రాష్ట్రంలోని యువతలో వంటపై మక్కువ కలిగేలా చేయడం, స్థానిక వంటకాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది.

**'రైస్ కుకింగ్ ఛాలెంజ్' ఇది సృజనాత్మకతకు పరీక్ష**

ఈ గ్రాండ్ ఫినాలేలో పోటీదారులు గంటన్నర పాటు సాగిన 'రైస్ కుకింగ్ ఛాలెంజ్'లో తలపడ్డారు. ఈ పోటీలో పాల్గొన్న వారికి ముందుగా తెలియని పదార్థాలు ఇచ్చారు. ఆ పదార్థాలు ఉపయోగించి ఒక వంటకం తయారు చేయాలి. ఇది వారి సృజనాత్మకత, తక్షణ ఆలోచనశక్తి, వంట నైపుణ్యానికి సవాల్‌గా నిలిచింది. ఈ టీసీఏ క్యులినరీ లీగ్ 2.0 విజేతగా హైదరాబాద్‌కు చెందిన రీజెన్సీ కాలేజ్ ఆఫ్ క్యులినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్మెంట్ ఎంపికైంది. ఈ విజయం రీజెన్సీ కళాశాల యువ చెఫ్లలో ఉన్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ ధర్మేందర్ లాంబా మాట్లాడుతూ ఇది తెలంగాణ వంట కళకు గర్వకారణం అన్నారు. ఇది ఒక పోటీ మాత్రమే కాదని, తెలంగాణలో ఉన్న స్థానిక వంటకాలను గుర్తించేందుకు, భవిష్యత్ చెఫ్లను ప్రోత్సహించేందుకు రూపుదిద్దుకున్న ఒక ఉద్యమంగా నిలిచిందన్నారు.



Mr. Sanjay K. Thakur, Principal, IHM-Hyderabad; along with the Jury, members of TCA and the participants at the prestigious state-level competition TCA Culinary League 2.0, at Institute of Hotel Management, Hyderabad (IHM-Hyderabad), DD Colony, today.

## పదవ తరగతి విద్యార్థిని అభినందించిన తపస్ రంగారెడ్డి జిల్లా బృందం



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** మంచాల మండలం చేన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావలి శోభ రవీందర్ ల కుమారుడు కావలి రామ్ చరణ్ రాజ్ ప్రభుత్వ పాఠశాల తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్లలో చదువుతూ ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 559/600 మార్కుల సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచాల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 3వ ర్యాంకును సాధించాడు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన రామ్ చరణ్ రాజ్‌ను తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మంచాల మండల అధ్యక్షులు రావుల శివ కుమార్, మాడ్గుల మండల భాద్యులు పోలమోని నగేష్, సంఘ భాద్యులు రాము, హరీష్, నరేంద్ర వర్ధన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి



ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి

**కీసర,మే07(జనంసాక్షి):** భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమై రైతులకు మేలు జరుగుతుందని కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. బుదవారం నాడు చీర్యల, కీసర లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన చట్టంతో సాదా బైనామా, అర్ ఓ అర్, విస్తీర్ణం ఎక్కువ తక్కువ, సీలింగ్, మ్యుటేషన్, ఇనామ్, రికార్డు సవరణ, కౌలుదారుల సమస్యలు, ఇతరత్రా సమస్యలన్నింటికీ పరిష్కారం జరుగుతుందన్నారు. భూ సంబంధ సమస్యలపై చీర్యాల 107, కీసరలో 243 అర్జీలు రాగా, మొత్తం 350 వచ్చాయని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని చెప్పారు. తహసీల్దారు అశోక్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై హర్షం




**జిల్లేడు చౌదరి గూడెం (జనంసాక్షి):** పాకిస్తాన్ పిఓకేలోని ఉగ్రశిబిరాలపై మెరుపు దాడి చేసిన భారత్ ఆర్మీపై ప్రశంసలు వెలువతాయి. జిల్లెడు చౌదరిగుడా మండల్ బీసీసెల్ అధ్యక్షురాలు ప్యాట జయ భారత ఆర్మీపై హర్షం వ్యక్తం చేశారు. మహిళలందరూ ఈరోజు భారతదేశ ఆర్మీపైన ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తం తొమ్మిది స్తావారాలపై విరుచుకుపడ్డ భారత్ ఆర్మీని ప్రశంసించారు. అదేవిధంగా మోడీ గారి నాయకత్వంలో శత్రువులకు తగిన బుద్ధి చెప్పగలదు అన్న విషయాన్ని మళ్లీ నిరూపించింది ఇది కేవలం ఆపరేషన్ కాదు ఆత్మగౌరవానికి ఇచ్చిన బలమైన సమాధానమని ఆమె స్పష్టం చేశారు. దేశ భద్రత కోసం ప్రతి చర్యకు మేము మహిళలుగా జాతీయ బిసి సేన సభ్యులుగా గర్వంగా మద్దతిస్తున్నాం. ఈ దేశాన్ని కాపాడే మహిళా యువశక్తి మోడీతో ఉంది. పాకిస్తాన్ కు చావు దెబ్బ అని ఆమె పేర్కొన్నారు. ఇది బుద్ధి చెప్పే చరిత్రత్మకమైన పాఠం అని ఆమె వాక్యానించారు.

## వరిధాన్యం ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలి





**బొంరాస్‌పేట, మే 7(జనంసాక్షి):** మండల పరిధిలోని మెట్లకుంట నాగిరెడ్డిపల్లి గ్రామాల్లోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వికారాబాద్ జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ డిపిఎం రామ్మూర్తితో కలిసి తనిఖీ చేశారు. రైతులు 17% తేమతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. అనంతరం పలురకాల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీలలో రైస్ మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.

## రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా పసుపుల సందీప్ ముదిరాజ్ ఎన్నిక



**రాజేంద్రనగర్,మే7(జనంసాక్షి):** రాజేంద్రనగర్ బిజెపి డివిజన్ నూతన అధ్యక్షుడిగా పసుపుల సందీప్ ముదిరాజ్ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా పసుపుల సందీప్ ముదిరాజ్ తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ లో చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోయి వారి సూచనలు సలహాలు తీసుకొని పార్టీ మరింత బలోపేతం దిశగా కృషిచేస్తానని అన్నారు. గతములో రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి మంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకువెళ్లి లబ్ధిపందే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.అనంతరం బొక్కా బాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొముర‌య్య, కె హరి కిషన్ జి ,సోల్కర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. గతములో రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తాని, రాబోయే ఎలాంటి ఎన్నికల్లో ఐనా పార్టీ విజయం సాధించే దిశగా కృషి చేస్తానని తెలియజేశారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షులుగా నరేందర్ గౌడ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బిజెపి పార్టీ మూడుచింతలపల్లి మండల నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన తప్పెట్ల నరేందర్ గౌడ్ అన్నారు. బుధవారం కేశవరం వరం గ్రామానికి చెందిన తప్పెట్ల నరేందర్ గౌడ్ బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎంఎల్ఏ కంటెస్టేడ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజి అధ్యక్షులు విక్రమ్ రెడ్డిలను కలిసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో మూడు చింతలపల్లి మండల పార్టీ బిజెపి అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు పార్టీ పెద్దలకు రుణపడి ఉంటా నన్నారు. పార్టీని అన్ని గ్రామాల్లో ముందుకు తీసు కెళ్లడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే మూడుచింతలపల్లి మండలం నారాయణపూర్ గ్రామ ఉపసర్పంచ్ హన్మంతు బిఆర్ఎస్ పార్టీ నుంచి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు బుద్ధి నివాస్, జిల్లా నాయకురాలు హైమారెడ్డి, మాజి అధ్యక్షుడు నందాల శ్రీనివాస్, కార్యదర్శి మల్లెపల్లి గరాజు, విజయలక్ష్మి, వెంకటేష్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో
## చండీ హెూమం వాసవి మాత జయంతోత్సవం

**అల్వాల్, మే 7(జనంసాక్షి):** అల్వాల్ పట్టణ పరిధిలోని సాయిసూర్య ఎంక్లేవ్, ఫేజ్ – 2, మురళీకృష్ణ కాలనీలో ఉన్న వాసవి టెంపుల్ రోడ్డులో (ఐస్ ఫ్యాక్టరీ రోడ్) ఏర్పాటు చేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో నాలుగవ రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం అధివాస ఉత్థాపన, ప్రాతఃకాలపూజ, నిత్యబలిప్రదానం, విగ్రహాల అభిషేకాలు, అధివాసాంగ హెూమాలు, చండీహెూమం నిర్వహించారు. అనంతరం వాసవిమాత జయంతోత్సవం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించగా, సాయంత్రం శయ్యాధివాసం, ప్రదోష పూజ, వేద స్వస్తి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తపస్య డాన్స్ అకాడమీ నిర్వహించిన భరతనాట్యం ఆకట్టుకుంది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను
## ధ్వంసం చేసిన భారత సైన్యానికి సెల్యూట్

- దేశ పౌరులంతా ఐక్యమత్యంగా ఉగ్రవాదంపై పోరాడాలి




**కాప్రా,మే7(జనంసాక్షి):** పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలను అంతమొందించిన భారత సైన్యం చర్యలు అభినందనీయమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సాయుధ దళాలు విజయవంతం కావడాన్ని హర్షిస్తూ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న యుద్ధ ట్యాంక్ ముందు మిఠాయిలు పంచుతూ భారత సైన్యానికి సెల్యూట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ మరియు కాశ్మీర్లలో ఉన్న ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడాన్ని ఏఐవైఎఫ్ స్వాగతిస్తుందన్నారు. ఇటీవల పహల్గాంలో దారుణమైన ఉగ్రవాద దాడి చేసిన పాక్ ప్రేరేపిత ఉగ్రచర్యల వలన, 25 మంది భారతీయ పౌరులు మరియు ఒక నేపాలీ జాతీయుడు ప్రాణాలను కోల్పోయామని, ఈ చర్యకు నేడు భారత సాయుధ దళాలు ధీటైన గట్టి జవాబు ఇచ్చారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఉగ్రవాదానికి ఎక్కడిదని వారు ప్రశ్నించారు.దేశ ప్రజలంతా భారత సాయుధ దళాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని, భారత పౌరులంతా ఐక్యమత్యంగా ఉన్నామనే సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు కళ్యాణ్, హేమంత్, శ్రీని వాస్, రమేష్,రమ్య, కీర్తన, ఫాతిమా,రాము తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన
## వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్‌పేట, మే 7(జనంసాక్షి):** మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామ శివారులో గార్గి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను బుధవారం ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, స్వామి మల్లేష్,శేఖర్,గార్గి విద్యానికేతన్ కరస్పాండెంట్ నవీన్, డైరెక్టర్ శివకుమార్ యువకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, మే7 (జనంసాక్షి):** ఓబులాపురం మైనింగ్ కేసులో గత 13 సంవత్సరాలుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కోర్టు నిర్దోషిగా తీర్పు వెలువరించడంతో మణికొండ టిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మణికొండ భారాస అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఆమె నివాసం వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధన్రాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందే లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్ రెడ్డి, విజయలక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, జై రామ్, భాను చందర్, సుమనళిని, రమణ మూర్తి, కందడ ప్రవీణ్ కుమార్, అశోక్, ఎస్.రేఖ, బిందు, మౌనేష్, మహేష్, శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల పోలీస్ స్టేషన్
## భవన నిర్మాణ పనులు ప్రారంభించిన ఎస్సై యాదగిరి



**బొంరాస్ పేట, దుద్యాల మే 7(జనంసాక్షి):** నూతనంగా ఏర్పడిన దుద్యాల మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించి దుద్యాల గేటు సమీపంలోని 1,090 సర్వేనెంబర్లో 2.18 ఎకరాల్లో అధికారులు కేటాయించారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కావడంతో బుధవారం స్థానిక ఎస్సై యాదగిరి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ విట్టల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ తాత్కాలిక భవనంలో కొనసాగుతోంది.

## స్వారత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి




**హయత్ నగర్, మే7(జనంసాక్షి):** సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏఎల్‌జి పార్క్‌లో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్యలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని వారు మండిపడ్డారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కూలి గ్యారెంటీ లేకుండా పోతుందని అన్నారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులతో పాటు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క స్థితి గతులను సమీక్షించి కేంద్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్త సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పొట్టేపాక రామస్వామి, భారతమ్మ, ప్రేమ్, జి ఎల్లయ్య బి సత్తయ్య, ఊరే రమేష్, టి భాగ్యమ్మ, కమలమ్మ, పోచమ్మ, శ్రీశైలం, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు,
## ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన

**బొంరాస్ పేట, మే 7 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక ఎస్బిఐ బ్యాంకు ముందు శిక్షణ ఎస్ఐ వెంకట్ కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుండి వచ్చే ఫోన్లు, అపరిచితుల నుండి వచ్చే వాట్సాప్ లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు.ఈకార్యక్రమంలో పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ జీవిత చరిత్రను అందరికీ తెలియజేయడం బాధ్యతగా తీసుకోవాలి


ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మే 7(జనంసాక్షి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను అందరికీ తెలియజేయడం బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి శాసనసభ్యులు టి.రాం మెహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లాఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాదు, ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా బాధ్యతతో పనిచేయాలన్నారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తెసుకొని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీలో అక్రమంగా చేపడుతున్న చర్చి నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల వెంకటేశ్వర కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న చర్చి నిర్మాణాన్ని వెంటనే ఆపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బీజేపి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేశ్‌లు మాట్లాడుతూ.. చర్చి నిర్మాణాన్ని ఆపాలని తాము అధికారులను అడిగితే.. మీ గుడికి పర్మిషన్ ఉందా అంటూ సమాధానం ఇచ్చారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెపడుతున్న చర్చి నిర్మాణంలో మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. దేవాలయాల నిర్మాణంలో మాట్లాడే అధికారం అధికారులకు లేదని స్పష్టం చేశారు. చర్చినిర్మాణాన్ని ఆపకపోతే హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చె పడుతామని గొనె శ్రీనివాస్. ఏర్పుల మహేశ్లు హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్



సూపర్ వైజర్ కావ్య తన పరిధికి మించి మాట్లాడుతోందని, గుడి కట్టుకుంటే పర్మిషన్ తీసుకున్నారా అంటూ హిందువులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని వారు ఆరోపించారు. టిపిఎస్ కావ్యపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాసాల నర్సింగరావు యాదవ బజారు కిరణ్ గౌడ్. బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, ధర్మారెడ్డిలతో పాటు అనేకమంది నాయకులు పాల్గొన్నారు.

# సీఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే మినీ అంగన్‌వాడి టీచర్స్ 306 జీవో విడుదల

- **సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్**



**తాండూరు మే 7(జనంసాక్షి):** సీఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే మినీ అంగన్‌వాడి టీచర్స్ 306 జీవో విడుదల అయిందని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్‌ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్‌గా అప్ గ్రేడ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 12 నెలల వేతనాలు (ఏరియర్స్) వెంటనే చెల్లించాలన్నారు. మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా (2024 జనవరిలో) రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందన్నారు. అయితే ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జీవో ఇవ్వలేదు. జీవో రానందున వీరికి పెరిగిన వేతనాలు(ఏరియర్స్)12 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా పెండింగ్ లో పెట్టిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని, అధికారికంగా జీవో ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న 12 నెలల వేతనాలు (ఏరియర్స్) వెంటనే చెల్లించాలని, అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించాము. ప్రతినెల అధికారులకు వినతి పత్రాలు అందజేశాము. ప్రాజెక్టు, జిల్లా స్థాయిలో అనేక పోరాటాలు నిర్వహించాము. హైదరాబాద్ డైరెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు చేశాము. శాసనసభ్యు లకు ఎమ్మెల్యేలకు రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు అందజేశాము. చలో హైదరాబాద్‌లు నిర్వహించాము. మార్చి 4న ప్రజావాణిని ముట్టడి చేశాము. మార్చ్ 17,18 తేదీల్లో రెండు రోజులు 48 గంటల ధర్నా కలెక్టర్ ఆఫీసుల ముందు రాష్ట్ర వ్యాప్తంగా వంటావార్పు చేసి నిరసన తెలియజేయడంతో పాటు కలెక్టర్ ఆఫీసులను దిగ్బంధనం చేశాము. ఈ విధంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీవోను విడుదల చేసింది. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు. వీరి పోరాటానికి అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు. అయితే ఈ జీవోలో 12 నెలల పెండింగ్ వేతనాలు(ఏరియర్స్) పైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వ లేదు. వీటి పైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలి. 12 నెలల పెండింగ్ వేతనాలు(ఏరియర్స్) ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, ఈ పెండింగ్ వేతనాలకు సరిపడా బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# ఈ నెల 10వ తేదీన జరిగే సెమినార్ను విజయవంతం చేయాలి


సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి

**చేవెళ్ల,మే 07 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ఈ నెల 10న చేవెళ్ల పట్టణం కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సెమినారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం బికేఎంయు జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య ఆధ్వర్యంలో సెమినార్కు సంబంధించిన కరపత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...10వ తేదీన నిర్వహించే సెమినార్కు ముఖ్య అతిథులుగా ఎస్ఎం ఖలీల్, సామాజిక ఉద్యమ నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్యలు హాజరు కానున్నారని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిపిఐ, ప్రజా సంఘాల కార్యకర్తలతోపాటు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, స్వరూప, గీత పని వాళ్ల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, మండల కార్యదర్శి కృష్ణయ్య గౌడ్, రైతుసంఘం రాష్ట్రనాయకులు సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త ఉప్పలపాటి రఘు సంతాపసభ

- **కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్‌లో ఉప్పలపాటి రఘు సంతాపసభ**



**కాప్రా, మే 7 (జనంసాక్షి) :** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎబికె భక్త బృందం గురుస్వామి ఉప్పలపాటి రఘు మరణం తీరని లోటు అని అయప్ప భక్త భృందం గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ అన్నారు. ఇటీవల కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిదిలోని భవానినగరా కాలనీలోని తన నివాసంలో రఘు అనారోగ్యంతో మృతి చెందాడు. అన్నపూర్ణ ఎస్టేట్‌లో అయప్ప భక్త బృందం అధ్వర్యంలో ఉప్పలపాటి రఘు సంతావనభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, పారిశ్రామికవేత్తలు ఆయన స్నేహితులు పాల్గొని నివాళు అర్పించారు, ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను గర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు గోవిందరెడ్డి, కాప్రా చిన్నతరహా పరిశ్రమల సమఖ్య అద్యక్షుడు యాదయ్య, కార్యదర్శి విద్యాసాగర్, టిడిపి నాయకులు టిజికె మూర్తి, నాగభైరవ సాంబశివరావు, సబ్బినేని వాసు, ఉప్పలపాటి మధు, అయప్ప భక్త బృందం రాంమోహన్ రావు, వాసిరెడ్డి శివప్రసాద్, ఎస్ఆర్ శ్రీనివాన్, బదర్ల సాంబయ్య, కొత్తపల్లి రాంబాబు, శేషు, నరేష్, బోను, కొండల్ రావు. అశోక్ గౌడ్, బి.శ్రీనివాసులు, పాపరావు అయప్ప భక్తభృందం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం : సీఐ శ్రీనాథ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామిర్ పేట్ పోలీసులు యుద్ధ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం రోజు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రజల్లో అప్రమత్తతను పెంపొందించేందుకు మరియు అత్యవసర పరిస్థితులలో సురక్షితంగా ఉండేందుకు శమీర్‌పేట పోలీసులు బుధవారం రోజు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 4:30 వరకు జరిగిన ఈ డ్రిల్‌లో, సైరెన్ లతో కూడిన పోలీసు వాహనాలు ముఖ్యమైన ప్రాంతా లలో తిరిగి అత్యవసర హెచ్చరికల శబ్దాలను అనుకరించాయి. ఈ శబ్దాలతో ప్రజలు అలాంటి పరిస్థితులలో వచ్చే హెచ్చరికల శబ్దాల పరిచయాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా, పోలీసులు ప్రజలకు ఈ క్రింది ముక్యమైన సూచనలు చేశా రు. ఈ సందర్బంగా శామీర్‌పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. శ్రీనాథ్ మాట్లాడుతూ..అప్రమత్తత అనేది అత్యంత ముఖ్యమైనది. ఏ పరిస్థితి వచ్చినా ప్రజలకు ఏమి చేయాలో, ఎక్కడికి వెళ్లాలో, ఎలా సురక్షితంగా ఉండాలో తెలిసి ఉండేలా చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. శామీర్‌పేట పోలీసులు ప్రజల భద్రత పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని, మరియు నిర్ధారణ లేని సమాచారం పంచుకోవడం నివారించాలని సూచించారు.

# మృత్యురాలు కుటుంబానికి మాజీ సర్పంచ్ మొహమ్మద్ నూరుద్దీన్ ఆర్థిక సాయం



**మోమిన్ పేట మే 7 (జనంసాక్షి):** వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల పరిధిలోని జంషీద్‌పూర్ గ్రామంలో బోయిని లింగమ్మ 55 బుధవారము ఉదయం ఆకస్మిక మృతి చెందినది ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ వారికుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి అంత్యక్రియలకు 5వేల రూపాయలు మృతురాలు కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు మరియు మాజీ ఉప సర్పంచ్ గొల్ల చంద్రయ్య 2 వేల రూపాయలు గొల్ల దత్తు గారు 2 వేల రూపాయలు గ్రామస్తులతో కలిసి మృతురాలు కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు వారి అంతక్రియల్లో జంషీద్ పూర్ గ్రామ స్థానిక నాయకులు బోయిని గోపాల్, గొల్ల సుభాష్, గొల్ల ప్రభు, గొల్ల దత్తు గొల్ల ప్రవీన్, గొల్ల లాలు, గొల్ల కిష్టయ్య ,పెద్ద గొల్ల నరేష్ మరియు వందల సంఖ్య లో వివిధ గ్రామాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బొంరాస్ పేట మండల బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా శ్రావణ్ గౌడ్




**బొంరాస్ పేట, మే 7 (జనంసాక్షి):** మండల బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన శ్రావణ్ గౌడ్ నియామకమయ్యారు. గతంలో ఆయన మండల వైస్ ఎంపీపీగా పనిచేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీలో చేరి డీకే అరుణ గెలుపుకు కృషి చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల నూతన అధ్యక్షుడిగా ఎంపికవ్వడానికి సహకరించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,జిల్లా,మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరేషన్ సింధూర్ భారతీయ యుద్ధ చరిత్రలో ఓ సుస్థిర అధ్యాయం : అరికెపూడి

**శేరిలింగంపల్లి, మే 07 (జనంసాక్షి) :** 'ఆపరేషన్ సింధూర్' పేరు వినగానే ప్రతి భారతీయుడు ఒళ్ళు పులకరించే విషయమని, కేవలం వీరనారులే స్వచ్ఛందంగా యుద్ధంలో పాల్గొని వందమంది ఉగ్రమూకలను మట్టుపెట్టిన ఘనమైన చరిత్ర అని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో అరికెపూడి ప్రసంగించారు. ఏప్రిల్ 22న అమాయకులైన హిందూ పర్యాటకులను కాశ్మీర్ పరిధి పెహల్గాం టూరింగ్ ప్రదేశంలో మహిళల ముందు తమ భర్తలను ఉగ్ర ముష్కరులు దారుణంగా కాల్చి చంపడంతో యావత్ భారతదేశం చలించి పోవడం జరిగిందని, నాటినుండి బుధవారం తెల్లవారుజామున పాక్ ఉగ్ర శిబిరాలపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దాడి విజయవంతంగా ముగిసే వరకు ప్రతి భారతీయుడి రక్తం మరుగుతూనే ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి, త్రివిధ దళాల అధిపతులు సరిగ్గా 15 రోజులు యుద్ధనీతిని రచించి ఇద్దరు వీరనారులు, మరి కొంతమంది మిలటరీ అధికారులు బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట 40 నిమిషాల సమయం లో పాకిస్తాన్ పై ముప్పేట దాడిని కొనసాగించి వందమంది పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టి పెట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 22 నాటి విషాద ఛాయలు కొంతమేర తొలగిపోయి ప్రస్తుతం దేశంలో పండుగ వాతావరణం నెలకొందని, ప్రతి భారతీయుడు దేశభక్తితో జయ జయ ద్వానాలు వినిపిస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని, ఇప్పటికే యుద్ధం ముగిసి పోలేదని, ఈ తరుణంలో ప్రతి భారతీయుడు కుల, మతాలకతీతంగా దేశానికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమయం లో దేశానికి వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాలలో పనికిరాని మెసేజ్‌లు పెట్టవద్దని, భవిష్యత్తులో అలాంటి వారిపై పరిస్థితిని బట్టి దేశద్రోహం కేసులు కూడా నమోదయ్యే అవకాశం లేకపోలేదని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతను పిఎసి చైర్మన్ ఎత్తి చూపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజల సైతం ఎంతో మనోధైర్యాన్ని ప్రదర్శించాల్సిన సమయమని, ఎటువంటి అపోహలకు, ఆందోళన గురు చెందాల్సిన అవసరం లేదని అరికపూడి భరోసాని వ్యక్తం చేశారు.

దేశ సరిహద్దులలో భారత ఆర్మీ శత్రుముకలతో పోరాడుతుందని, భారతీయులుగా ఆయా ప్రాంతాలలో సంఘవిద్రోహులు, ఉగ్రమూకల సానుభూతిపరులు, మత విద్వేషాలను రగిలించే వారిపై ప్రత్యేక దృష్టిని సారించి ఎక్కడికక్కడ వారిని నిరోధించడం తోపాటు పోలీసు, రక్షణ శాఖ విభాగ అధికారులకు సదరు వ్యక్తుల సమాచారాన్ని చేరవేయాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు.

## పెదప్రజల గుండెల్లో చందు మాహరాజ్ చిరస్మరణీయులు

**తాండూరు మే 7(జనంసాక్షి) :** నిరు పెదప్రజల గుండెల్లో చందు మాహరాజ్ చిరస్మరణీయులని వివిద పార్టీల నాయకులు,తనయుడు నరేష్ మహారాజ్ అన్నారు.బుధవారం తాండూరు పట్టణంలోని విలియామున్ చౌరస్తా వద్ద స్వర్గీయ చందు మాహరాజ్ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేసిన తనయుడు నరేష్ మహారాజ్ తో పాటు వివిధ పార్టీల నేతలు కలిసి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మాజీ మంత్రి చందుమహారాజ్ ఆశయ సాధన కోసం కృషి చెద్దామని పిలుపునిచ్చారు. నిరుపేద ప్రజల కోసం చందు మహారాజ్ చేసిన సేవలను గుర్తు చేశారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి చందు మహారాజు అని అన్నారు.చందు మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బివిజీ పౌండేషన్ వ్యవస్థాపకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంపంత్ కుమార్, జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, ప్రబాకర్ గౌడ్ ,వివిధ పార్టీల నాయకులు,బీసీ సంఘం నాయకులు మహిళా నాయకులు వివిధ పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జయహో.. భారత్

### ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక నిర్ణయం

### పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**బోడుప్పల్-జనంసాక్షి :** జమ్మూ కాశ్మీర్ పహాల్గం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన "ఆపరేషన్ సింధూర్" సూపర్ సక్సెస్ అయిన నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, భారత సైన్యం యొక్క వీర, పరాక్రమాలకు ఇది నాంది అని, సుమారు 25 మంది హిందువులను లక్ష్యంగా విచక్షణారహితంగా చంపిన ఉగ్రవాదులకు,దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత దెబ్బను పాకిస్తాన్ కి రుచి చూపించిందని,సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా మొన్న సైన్యం చేసిన ఈ ఆపరేషన్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందని,ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి,భారత ప్రభుత్వానికి అండ దండగా ఉంటారని,భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు.అదేవిధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ,మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ.. ఉగ్రదాడిలో బలైన అమరులకు మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.

## పలు ప్రాంతాల్లో మార్క్‌డ్రిల్

**శంషాబాద్, మే 7 (జనంసాక్షి) :**

ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో శత్రుదేశం మనపై బాంబు దాడులు చేస్తే ప్రజలు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి, ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రవర్తించాలి దానిపై పోలీసులు ఉన్నతాధికారులు మార్క్ డ్రిల్ నిర్వహించారు. డిసిపి, రాజేష్, ఏసిపి కే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, ఎంపీడీఓ మున్ని, స్టేషన్ ఆఫీసర్ బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ సమీపంలో మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఇండియా- పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో యుద్ధ సైరన్ వెగగానే అత్యవసర పరిస్థితిని అనుకరించి, ఎక్కడ వారు అక్కడే తలదాచుకోవాలి, రోడ్డుపై వెహికల్ లైట్లను ఆఫ్ చేసి మెల్లగా నడపాలి. అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే శిక్షణను నిర్వహించడం. అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమర్థవంతమైన స్పందనను ప్రజలు తెలుసుకోవాలి. మాక్ డ్రిల్ ద్వారా, ప్రజలు, సంస్థలు అత్యవసర సేవల సిబ్బంది ఎలా స్పందించాలో తెలుసుకోవచ్చు, వారి సమన్వయాన్ని మెరుగుపరుచుకోవచ్చు వాస్తవ పరిస్థితులలో సమర్థవంతంగా స్పందించడానికి సిద్ధంగా ఉండవచ్చు. శత్రుదేశం మనపై బాంబుల దాడి జరిపినప్పుడు యుద్ధ సైరన్ మోగుతుంది.

వెంటనే ప్రజలు అప్రమత్తమై తన బంకర్ లోకి ఇండ్లలోకి వెల్లి ప్రాణాలను కాపాడుకోవాలి, గ్యాస్ సిలిండర్లు, కరెంటును ఆఫ్ చెయాలి.మాక్ డ్రిల్ యొక్క లక్ష్యం, అత్యవసర పరిస్థితులకు సంబంధించి ప్రజలు, సంస్థలు అధికారుల సమర్థతను పెంచడం, వారి సమన్వయాన్ని మెరుగుపర్చడం ప్రాణాలను రక్షించుకోవడం కోసం యుద్ధ సమయాలలో సైరన్ మగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వృద్ధ దంపతుల హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### బంగారు పుస్తె, 152 గ్రాముల వెండి, రూ. 20,000 స్వాధీనం

**అల్వాల్, మే 7 (జనంసాక్షి):**



అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో మే 4న ఉదయం ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధ దంపతులను ఒక దుండగుడు అఘాయిత్యంగా హత్య చేసి, వారి వద్ద ఉన్న ఉన్న బంగారం, వెండి, నగదు, సెల్‌ఫోన్లు దోచుకెళ్లాడు. ఈ హృదయ విదారక ఘటన ఆల్వాల్ పోలీసుల్ని హడలెత్తించింది. కేసు నమోదు చేసి పటిష్టంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు సేకరించి కేవలం రెండు రోజుల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. మృతులు అల్లి కనకయ్య (70), అల్లి రాజమ్మ (65) దంపతులు. వీరు సూర్యనగర్‌లో నివసిస్తూ, శ్రమజీవులుగా జీవనం సాగిస్తున్నారు. నిందితుడు సూర్యనగర్ కాలనీలో 2వ తేదీ రాత్రి ఒక ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు. ఇంటివారే నిద్రలేవడం వల్ల అక్కడి నుంచి పారిపోయాడు. మే 3న తెల్లవారుజామున రాత్రి 11:30 గంటల సమయంలో, బయట పడేసిన సెంట్రింగ్ కర్రతో ఇద్దరి తలలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం వారి మెడలో ఉన్న బంగారు పుస్తె, వెండి పట్టగొలుసులు, ఇంట్లో ఉన్న రూ.20,000 నగదు, రెండు సెల్‌ఫోన్లు తీసుకొని పారిపోయాడు. నిందితుడు చింతకింది అనిల్ (37) క్రిష్ణనగర్ కాలనీ, మచ్చ బొల్లారం నివాసి. 2003 నుంచి చిన్నతనంలోనే దొంగతనాలకు అలవాటు పడిన ఇతను, జువెనైల్ హోమ్‌లో కూడా ఉన్నాడు. ఇప్పటివరకు ఇతనిపై దాదాపు 29 క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2013లో మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో అతడికి జీవితఖైదు పడింది, ఇటీవలే హైకోర్టు ఉత్తర్వులతో జైలులో నుంచి విడుదలయ్యాడు. తిరిగి అల్వాల్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు.

ఘటన జరిగిన ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు విశ్లేషించి, పాత నేరస్థుడిగా గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో మే 6న మధ్యాహ్నం కృష్ణనగర్ కాలనీలో అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, బంగారు పుస్తె, వెండి 152 గ్రాములు, రూ.20,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తు డీసీపీ శ్రీ డి. శ్రీనివాస్(యస్ ఒ టీ మేడ్చల్), అదనపు ఎస్పీ కె. పురుషోత్తం, ఏసీపీ కె. రాములు పర్యవేక్షణలో, అల్వాల్ ఇన్స్పెక్టర్ యం. రాహుల్ దేవ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప, సీసీఎస్ మేడ్చల్ ఇన్స్పెక్టర్ దాలి నాయుడు, ఎస్ఓటీ ఇన్స్పెక్టర్ ఆర్. శ్యాం సుందర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అద్భుతంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకుంది. వీరందరికీ ఉన్నతాధికారులు రివార్డులు అందించనునట్లు డి మీసిపి కోటిరెడ్డి వెల్లడించారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

### తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ కె.శివాసేనారెడ్డి



చేవెళ్ల,మే 07 (జనంసాక్షి) స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ ఐలోపేతం కోసం పని చేయాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ కె. శివాసేనారెడ్డి తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రం లోని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం చేవెళ్ల నియోజకవర్గం ఇన్ చార్జీ పామెన భీంభరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివాసేనారెడ్డి, తెలంగాణ రాష్ట్ర డైయిరీ ఫామ్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, రాష్ట్ర ఫొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం పరిశీలకులు దరాసింగ్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివాసేనా రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఆదిష్టానం మేరకు ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బీమ్...జై బాపు... సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మహాత్మాగాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి వంద సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ వంద శాతం న్యాయం చేస్తుందన్నారు. పార్టీ ఉన్న కొత్త పాత కార్యకర్తలు దరు ఐక్యంగా ఉండి రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పని చేయాలని సూచించారు. మండల స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు పార్టీని సంస్థగతం చేసే దిశగా నాయకులు ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపును ప్రతి కార్యకర్త, నాయకులు స్వాగతించాలన్నారు. ఈ నెల 10వ తేది వరకు అన్ని మం డలాల్లో జై భీమ్...జై బాపు కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే అవకాశం ఉంటుందన్నారు. దేశ పార్లమెంట్లో అంబేడ్కర్ రచించిన రాజ్యంగాన్ని అవమనపరిచే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర డైయిరీ ఫామ్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డిలు మాట్లాడుతూ...దేశంలో మహనీయులు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలందరి అభిప్రాయాల మేరకు పార్టీ మండలం, గ్రామ అధ్యక్షుల ఎంపిక ఉంటుందన్నారు. పార్టీలో గత 2017 సంవత్సరం నుంచి కష్టపడి పని చేసిన కార్యకర్తలకు మంచి గుర్తుంపు ఉంటుం దన్నారు. కార్యకర్తల వల్లనే రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అందరిని కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించకుండా దూరంగా నాయకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులను హెచ్చరించారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్టీ భీంభరత్ మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలో కాం గ్రెస్ పార్టీలో రెండు గ్రూప్లు ఉండడంతో పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని చె ప్పారు. పార్టీలో కష్టపడిన వారికి పదువులు ఇవ్వకుండా వలస వచ్చిన నాయకులకు పదువులు వస్తున్నాయని వాపోయారు. కాంగ్రెస్ అదిష్టానం స్పందించి సమన్వయ కమిటీలు నిర్వహించి నిజనమైన కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ నాయకులు గౌరి సతీష్, చేవెళ్ల, గుండాల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, నక్క బుచ్చి రెడ్డి, మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాణెయ్య, వెంకటయ్య, జనార్థన్రెడ్డి, చంద్రశేఖర్, చేవెళ్ల, శాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బందారి ఆగిరెడ్డి, చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, రాములు, మాణిక్యం, టేకులపల్లి శ్రీనివాస్, భార్గవ్ రామ్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.